Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 118 | శనివారం 4 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# అమరావతి కోసం ఎస్పీవీ

## రాజధానిలో భూసేకరణ నోటిఫికేషన్ నుంచి 343.36 ఎకరాల భూమి మినహాయింపు



**అమరావతి- సూర్య వాస్తవం,** అక్టోబరు 3: రాజధాని అమరావతిలో పనుల వేగవంతంకోసం, ప్రత్యేక ప్రాజెక్టుల అమలుకోసం స్పెషల్ పర్పస్ వెహికల్‌ను (ఎస్పీవీ) ఏర్పాటుచేస్తూ రాష్ట్ర మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది. కంపెనీ చట్టం కింద దీనిని ఏర్పాటుచేస్తారు. అలాగే, గతంలో భూసేకరణ నోటిఫికేషన్ నుంచి 343.36ఎకరాల భూమిని ఉపసంహరించుకునేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు క్యాబినెట్ అనుమతిని ఇచ్చింది. నీటి సంఘాల సభ్యుల ఎంపికకు, అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు సంబంధించి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించింది. దీనికోసం రూపొందించిన ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇద్దరుకన్నా ఎక్కువమంది పిల్లలున్నా, ఈ పదవుల్లో కొనసాగటానికి ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఇలాంటి కీలక నిర్ణయాలెన్నింటినో తీసుకున్నారు. ఆ వివరాలను సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్ధసార?థి మీడియాకు వెల్లడించారు. మంత్రిమండలిలో వ్యక్తిగత ఎజెండాలేవీ లేవని, ప్రజా సమస్యలపైనా చర్చించామని పార్ధసార?థి తెలిపారు. "రాజధాని ప్రాంతంలో రెండో దశ భూసేకరణ అంశంపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదు. స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, పెన్షన్ల పెంపు, దీపం-2 పథకం లబ్ధితోపాటు రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్దేశించారు. అర్హులైన ప్రతి పేదకూ ఇల్లు, ఇంటి స్థలం ఇస్తాం" అని మంత్రి తెలిపారు.

### ప్రధాన నిర్ణయాలు..

- ఏపీటూరిజం పాలసీలో కారవాన్ టూరిజాన్ని చేర్చడానికి మంత్రివర్గం ఆమోదం. అలాగే, హోమ్ స్టే/ బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానాన్ని ప్రోత్సహించడానికి ఫ్రేమ్ వర్క్‌ను ఈ పాలసీలో భాగం చేసేందుకు సమ్మతి.
- ఏపీ అసైన్డ్ ల్యాండ్స్(బదిలీల నిషేధం) బిల్లు 2025ను సవరిస్తూ ముసాయిదా బిల్లుకు ఆమోదం.
- ప్రకాశం బ్యారేజ్, దివిసీమ భద్రత, నిర్మాణ పటిష్టతకు రూ.4.49 కోట్లతో వరద మరమ్మతు పనులకు ఆమోదం.
- హంద్రి-నీవా సుజలస్రవంతి ప్రాజెక్టు రెండోదశ కింద రాకెట్ల గ్రామం వద్ద అమిద్యాల ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించడానికీ, ప్యాకేజీ 52ఏ కింద మిగతా పనులను రూ.72.30కోట్లతో చేపట్టడానికీ అంగీకారం.

- మిగతా 2లో..




## 100 రూపాయలతో రిజిస్ట్రేషన్

**కాకినాడ- సూర్య వాస్తవం,** అక్టోబరు 3: ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసింది. అక్టోబర్ నుంచి గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకునేలా నిర్ణయం తీసుకుంది.

- మిగతా 2లో..



## బెంగళూరు దాటని జగన్

**కడప- సూర్య వాస్తవం, అక్టోబరు 3:** వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయం అని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. కానీ ఆయన క్షేత్రస్థాయిలో చేస్తున్న ప్రయత్నాలలో చాలా రకాల లోపాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన రాష్ట్రంలో ఉండడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది మొదలు ఆయన ఎక్కువగా బెంగళూరుకు పరిమితం అవుతున్నారు. అక్కడ నుంచి తాడేపల్లి కి రాకపోకలు సాగిస్తున్నారు. ప్రారంభంలో వారంలో నాలుగు రోజులు పాటు తాడేపల్లిలో ఉండేవారు. అయితే అది క్రమేపి రెండు రోజులకు పడిపోయింది. ఒక్కోసారి తాడేపల్లి కి కనిపించకుండా కూడా మానేశారు.

- మిగతా 2లో..



## 26 నుంచి చైనాకు విమాన సర్వీసులు

**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, అక్టోబరు 3:** కోవిడ్-19 , గల్వాన్ లోయలో సైనికుల మధ్య జరిగిన ఘర్షణల కారణంగా ఐదేళ్లుగా నిలిచిపోయిన భారత్-చైనా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నాయి. అక్టోబరు 2న భారత విదేశాంగ శాఖ ఈ ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ నెల 26 నుంచి విమాన సేవలు

- మిగతా 2లో..

# 11వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి కసరత్తు



**అమరావతి- సూర్య వాస్తవం అక్టోబరు 3:** ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు పోలీసు శాఖ మరో గుడ్ న్యూస్ చెప్పనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోలీసు ఉద్యోగాల భర్తీకి ఆ శాఖ కసరత్తు ప్రారంభించింది. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, ఏపీఎస్పీ, స్పెషల్ ఆర్మ్‌డ్ రిజర్వుసీపీఎల్, పీటీఓ, కమ్యూనికేషన్స్‌లో ఉన్న ఉద్యోగాలు ఫిల్ చేయాలని భావిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి పంపించారు డీజీపీ. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఈ ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్లు రిలీజ్ చేయనున్నారు. సివిల్ పోలీస్ ఫోర్స్‌లో 315 ఎస్సైలు, 3580 సివిల్ కానిస్టేబుల్, 96 ఆర్ఎస్ఐ పోస్టులు,2520 ఏపీఎస్పీ కానిస్టేబుళ్ల భర్తీకి అనుమతి ఇవ్వాలని డీజీపీ కార్యాలయం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే ఏపీ స్టేట్‌లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఈ ఉద్యోగాలను భర్తీకి నోటిఫికేషన్ ఇస్తారు. ఇంకా వివరణాత్మకంగా చూస్తే...

ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీవరకు వివిధ విభాగాల్లో గుర్తించిన ఖాళీలను మాత్రమే పంపించారు. నేరస్తులు కొత్త కొత్త విధానాల్లో క్రైం చేస్తున్నారు. సైబర్ క్రైం పెరిగిపోతోంది. రాష్ట్రంలో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేయాలంటే సిబ్బంది అవసరం అని పోలీసు శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ ఉద్యోగాల భర్తీకి వీలైనంత త్వరగా అనుమతి ఇచ్చి నోటిఫికేషన్ ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సూచించింది.

| పోస్టు పేరు | ఖాళీల సంఖ్య |
|---|---|
| ఎస్ఐ(సివిల్) | 182 |
| రిజర్వ్ ఎస్ఐ(ఏఆర్) | 116 |
| రిజర్వ్ ఎస్ఐ(ఎస్ఏఆర్-సీపీఎల్) | 18 |
| రిజర్వ్ ఎస్(ఐఏపీఎస్పీ) | 53 |
| ఎస్ఐ(కమ్యూనికేషన్) | 61 |
| ఎస్ఐ(పీటీఓ) | 14 |
| సివిల్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు | 3622 |
| ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ | 2000 |
| ఏపీఎస్పీ పోలీస్ కానిస్టేబుల్(డ్రైవర్) | 198 |
| పోలీస్ కానిస్టేబుల్(కమ్యూనికేషన్) | 298 |



## ఏపీకి వాయుగండం

**విశాఖపట్టణం-సూర్య వాస్తవం, కాకినాడ అక్టోబరు 3:** ఏపీకి భారీ వర్ష సూచన. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉంది. రాయలసీమలో వర్షాలు దంచి కొడుతున్నాయి.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## వైసీపీ యూ టర్న్



**గుంటూరు- సూర్య వాస్తవం, అక్టోబరు 3:** ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయితే వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని జగన్ దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకపోతే తప్పుడు సంకేతాలు వెళతాయని, నేతలు కూడా గ్రామ, పట్టణ స్థాయిలో డీలా పడే అవకాశముందని జగన్ భావిస్తున్నారు.

- మిగతా 2లో..

## అమరావతికి హైస్పీడ్ కారిడార్

### కోల్‌కతా-చెన్నై హైవేకి సమాంతరంగా నిర్మాణం



**విజయవాడ-సూర్య వాస్తవం, అక్టోబరు 3:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు, మౌలిక వసతుల కల్పన, హైస్పీడ్ కారిడార్లపై ఫోకస్ చేసింది. ఎప్పటికప్పుడూ కేంద్ర ప్రభుత్వం తో వందే భారత్ రైళ్లు పెంచడం, బుల్లెట్ రైలు అవకాశాలపై చర్చలు జరుపుతూనే.. రాష్ట్రంలో వీలున్నచోట హైస్పీడ్ కారిడార్ల ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఏపీకి మరో హైస్పీడ్ కారిడార్ రానుంది.

- మిగతా 2లో..

## సంపాదకీయం

# భారత్‌లో పెరుగుతున్న విడాకులు

భారత్‌లో విడాకుల ట్రెండ్ భారీగా పెరుగుతోందని ఓ సర్వేలో వెల్లడైంది. ఇక విడాకులు తీసుకున్న తర్వాత పురుషులు ఎదుర్కొనే ఆర్థిక సంక్షోభంపై ఈ సర్వే సంచలన విషయాలను వెలుగులోకి తీసుకువచ్చింది. ఇక విడాకుల ఖర్చులు, విడాకుల తర్వాత భరణం చెల్లింపుల కోసం 42 శాతం మంది పురుషులు అప్పులు చేస్తున్నారని వెల్లడైంది. అదే సమయంలో పురుషులు సంపాదించే సంపాదనలో ఏటా 38 శాతం సొమ్మును.. విడాకుల తర్వాత మెయింటెనెన్స్ కింద చెల్లిస్తున్నారని ఈ సర్వేలో తేలింది. ఈ సర్వే ప్రకారం.. విడాకుల ఆర్థిక భారం పురుషులపైనే పడుతోందని వెల్లడించిందిమన దేశంలో రోజురోజుకూ విడాకులు తీసుకుంటున్న వారి సంఖ్య అమాంతం పెరిగిపోతుండటం తీవ్ర సంచలనంగా మారుతోంది. అయితే విడాకులు అనేది కేవలం మానసిక వేదన మాత్రమే కాకుండా.. జీవితంలో ఎదురయ్యే అతిపెద్ద ఆర్థిక సంక్షోభం అని తాజాగా నిర్వహించిన ఒక కొత్త అధ్యయనం నిరూపించింది. భారతదేశంలోని టైర్ 1, టైర్ 2 నగరాల్లో విడాకులు తీసుకున్న కొంతమందిపై ఓ సంస్థ నిర్వహించిన అధ్యయనంలో సంచలన విషయాలు బయటికి వచ్చాయి. విడాకుల తర్వాత ఒక పురుషుని ఆదాయంలో ఏడాదికి 38 శాతం భరణం , మెయింటెనెన్స్ వంటివి చెల్లించేందుకే ఖర్చు అవుతున్నట్లు వెల్లడించింది. అదే సమయంలో 42 శాతం మంది వ్యక్తులు.. విడాకుల సమయంలో చెల్లించే భరణం కోసం రుణాలు తీసుకుంటున్నట్లు తేలిందిఫైనాన్స్ మ్యాగజైన్ అనే సంస్థ భారత్‌లోని టైర్ 1, టైర్ 2 వంటి నగరాలకు చెందిన 1,258 మందిపై నిర్వహించిన 2025 సర్వే ప్రకారం.. విడాకుల ఆర్థిక భారం పూర్తిగా పురుషులపైనే పడుతోందని వెల్లడించింది. విడాకుల తర్వాత మెయింటెనెన్స్ చెల్లించేందుకు.. పురుషులు తమ వార్షిక ఆదాయంలో సగటున 38 శాతం ఖర్చు చేస్తున్నట్లు ఈ సర్వే వివరించింది. దాదాపు 49 శాతం మంది పురుషులు విడాకులకు సంబంధించిన ఖర్చుల కోసం రూ.5 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేసినట్లు వెల్లడైంది. ఇక ఇందులో మరో ఆందోళన కలిగించే విషయం ఏంటంటే.. 42 శాతం మంది పురుషులు భరణం చెల్లింపులు లేదా న్యాయ ప్రక్రియల కోసం రుణాలు తీసుకుంటున్నారని తెలిపింది.భరణం చెల్లించే పురుషుల్లో 29 శాతం మంది సెటిల్‌మెంట్ తర్వాత తమ ఆస్తుల నెట్ వర్త్ ప్రతికూలంగా మారిందని ఈ సర్వేలో వెల్లడించారు. ముందస్తు ప్రణాళిక లేకుండా ఇలాంటి విడాకుల ఖర్చులు ఉంటే.. ఆర్థికంగా చాలా సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోతారని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. విడాకులు తీసుకున్న పురుషుల్లో దాదాపు సగం మంది విడాకుల తర్వాత తమపై పడే ఆర్థిక భారాన్ని ముందుగా అంచనా వేయలేకపోతున్నారని ఈ సర్వే పేర్కొంది. కోర్టు ఫీజులు, లాయర్ ఖర్చులు, భరణం, పిల్లల నిర్వహణ ఖర్చులతో ఈ భారం భారీగా పెరుగుతోందని తెలిపింది.ఈ సర్వే పాల్గొన్న ఒక వ్యక్తి తన 7 ఏళ్ల న్యాయ పోరాటానికి సుమారు రూ.8-9 లక్షల వరకు ఖర్చు అయిందని.. దీనివల్ల మానసికంగా, ఆర్థికంగా తాను పూర్తిగా కుంగిపోయానని తెలిపారు. ఇటీవలి కాలంలో విడాకుల సమయంలో భరణం మొత్తాన్ని పెంచుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతున్నాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో మొత్తం విడాకుల రేటు దాదాపు 1 శాతం వద్ద తక్కువగానే ఉన్నప్పటికీ.. బెంగళూరు, ఢిల్లీ, ముంబై వంటి పట్టణ ప్రాంతాల్లో గత కొన్నేళ్లలో విడాకుల కేసులు 30 నుంచి 40 శాతం పెరిగినట్లు తెలుస్తోంది.బాంబే హైకోర్టు, ఫ్యామిలీ కోర్టులో లాయర్ అయిన అదితి మోహోని భార్యాభర్తల జీవితంలో వచ్చే ఆర్థిక నష్టాన్ని నివారించడానికి లేదా దాన్ని తగ్గించడానికి కొన్ని కీలక సూచనలు చేశారు. పెళ్లికి ముందు భార్యాభర్తలు ఇద్దరూ స్పష్టమైన ఆర్థిక నియమాలను ఏర్పరచుకోవాలని.. వాటిని డాక్యుమెంట్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఆదాయాన్ని ఎలా పంచుకోవాలి అనేదానిపై నిర్ణయం తీసుకుని జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాలని సూచించారు. భార్యాభర్తల్లో ఒకరు ఉద్యోగం చేయకుండా ఇంట్లోనే ఉంటే.. వారి పేరు మీద ఆస్తులు లేదా బీమాను సృష్టించాలని తెలిపారువిడాకుల సమయంలో ఆస్తులు, అప్పులు, ఆదాయం, భరణం, పిల్లల పోషణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని, రికార్డుల కాపీలను భద్రపరుచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. హక్కులను కాపాడుకోవడానికి, సాఫీగా మారడానికి ఫ్యామిలీ లాయర్ లేదా ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఆర్థిక విషయాల్లో భార్యాభర్తలిద్దరూ ముందే ఒక అభిప్రాయానికి వస్తే.. తర్వాత ఎదురయ్యే ఒత్తిడిని నివారించవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. విడాకులకు సంబంధించిన న్యాయ ప్రక్రియలను ప్రారంభించడానికి ముందే కనీసం 6 నెలల ఖర్చులకు సరిపడా డబ్బును సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇది లీగల్ ఫీజులు, అద్దె, రోజువారీ ఖర్చులకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

# సీఎం గారూ.. దశాబ్దాల సమస్యలు పరిష్కరించండి

### రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి

అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం అక్టోబర్ 3: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం సుండుపల్లె మండల అభివృద్ధిపైన రాజకీయ నిర్లక్ష్యంతో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక చోరవతో పరిష్కారించాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శుక్రవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.బ్రిటిషు పరాయి పాలనపై తిరుగుబాటు చేసి భారత దేశ స్వాతంత్ర్య సముపార్జన కోసం అహింసే ఆయుధంగా పోరాడిన జాతి పిత మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2 రోజునే "చేడు పై మంచి సాధించిన ఆంత్యమ విజయం" అనే పవిత్రమైన విజయదశమి పర్వదినం సందర్భంగా సత్ సంకల్పదీక్షతో సుండుపల్లె మండల ప్రజలంతా సమైక్యంగా రాష్ట్రప్రభుత్వం సానుకూలంగా స్పందించే వరకు పోరాడేందుకు సంసిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. సుండుపల్లె మండలానికి సాగు త్రాగు నీరు అందించాల్సిన ఝరికోన ప్రాజెక్టును 2006 సంవత్సరంలో మొదలెట్టి 2009 సంవత్సరాని కల్లా ప్రాజెక్టు మట్టికట్ట, తూము,మొరవ పనులు పూర్తచేసినప్పటికి ఝరికోన ప్రాజెక్టు వర్షపు నీటినిల్వతో కలకలలాడుతూ సంవృద్ధిగా ఉన్నప్పటికీ సాగు నీటి కాలువల పనులు నేటికీ మొదలెట్టాక పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుండుపల్లె-రాయచోటి డబుల్ లైన్ నిర్మాణం పనులు తగినంతగా నిధులు మంజూరు చేయకపోవడం, అటవీ శాఖ యంత్రాంగం అనుమతులు మంజూరు చేయడంలో జరుగుతున్న జాప్యం వల్ల ఎక్కడ పనులు అక్కడ నిలిచిపోయి కూనరిల్లుతోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. సుండుపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి



చేయాలని, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేయాలని, సుండుపల్లె మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయానికి శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించాలని, సుండుపల్లె ,వీరబల్లె మండలాలను రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో నుంచి తోలగించి రాయచోటి రెవెన్యూ డివిజన్ లో కలపాలని, సుండుపల్లె మండలంలో త్రాగు నీటి సమస్య పరిష్కారంగా రోళ్ళమడుగు మంచి నీటి పథకం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులు వెంటనే పూర్తి చేయాలని,వై.ఆదినారాయణరెడ్డి ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు సకాలంలో పూర్తి చేసి, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆదర్శనీయుడు జాతిపిత

గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: జాతిపిత మహాత్మా గాంధీ 156 వ జయంతి సందర్భంగా గురువారం గోరంట్ల పట్టణం లోని గాంధీ విగ్రహంనకు కూటమి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ అహింసనే ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారిని ఎదిరించి, శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించి చరిత్రలోనే మహెూన్నత వ్యక్తిగా, జాతిపితగా నిలిచారని కొనియాడారు. 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో బ్రిటిషర్లు దిగివచ్చి స్వాతంత్ర్యాన్ని ఇచ్చారన్నారు. మహాత్మా గాంధీని అందరూ ప్రేమగా "బాపూజీ" అని పిలుస్తారని, బాపూజీ భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనూ తనదైన ముద్ర వేసుకున్నార న్నారు. ప్రపంచ దేశాలకు గాంధీఇజం ఒక గొప్ప పాఠమయిందన్నారు. మహాత్మా గాంధీ చేసిన ఉద్యమాలు, సంస్కరణలు గుర్తుచేశారు. స్వదేశీ విధానం, గ్రామాల అభివృద్ధి, సమైక్యతా భావాన్ని గుర్తు చేసుకున్నారు. అలాంటి మహనీయుని ఆలోచనలు, ఆశ యాలు అందరికి ఆదర్శ ప్రాయం అన్నారు, ఈ కార్యక్ర మంలో రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, బీజేపీ మండల అధ్యక్షులు బోయలక్ష్మీనారాయణ, జనసేన సంతోష్ కుమార్,పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, మండల టీడీపీ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, బీసీ సెల్ గిరిధర్ గౌడ్, సహకార సంఘం చైర్ పర్సన్ బెల్లాల చెరువు చంద్ర, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, రవిమోహన్, డైరెక్టర్ నబీ రసూల్, దేవాంగం శ్రీనివాసులు, గంగాధర్, ఉత్తమ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సుబ్బారెడ్డి, అశ్వర్థ రెడ్డి,వేణు, జయరామ్, కసిరెడ్డి పల్లి రాజారెడ్డి, శ్రీనివాసులు, త్యాగరాజు, రామచంద్ర రెడ్డి,కురబ మహేంద్ర, గంగం పల్లి సుబహాన్,ప్రతాప్ నాయుడు,మహేష్ యాదవ్,రమేష్, ఖలీమ్ ఖాన్, మల్లేష్, అమానుల్లా, రఫీక్, ఉస్మాన్ ఖాన్, కురుబ మల్లి కార్జున, సద్దాంతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మారెమ్మ దేవాలయంలో పూజలు

గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: గోరంట్ల మండల పరిధిలోని గుమ్మయగారి పల్లి గ్రామం లో వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయంలో దసరా, విజయదశమి పండుగ సందర్భంగా ప్రత్యేక దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మలసముద్రం పంచాయితీ సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, అదేవిధంగా శ్రీమారెమ్మ దేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అనాధ ఆశ్రమానికి తన సొంత నిధులతో నీటి బోరును వేయిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ చైర్మన్ దేవిస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.





# ఓటు చోరీకి చెక్.. రాజ్యాంగ రక్షణ మా ధ్యేయం

- ప్రొద్దుటూరులో కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా

ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: "ఓటు దొంగ - గద్దె దిగు" అనే నినాదాలతో ఇంటింటికీ కాంగ్రెస్ వెళ్లి ఓటు చోరీల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా తెలిపారు. సోములవారిపల్లి పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్‌లో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడుతూ "ప్రజాస్వామ్యం బలపడాలంటే ఒక్కో ఓటు విలువను కాపాడాలి. ఎన్నికల్లో జరుగుతున్న ఓటు చోరీలు దేశ భవిష్యత్తుకు ముప్పు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత" అని స్పష్టం చేశారు. "ఓటు చోరీని అరికడదాం %-% రాజ్యాంగాన్ని కాపాడుకుందాం" అనే శక్తివంతమైన నినాదాలతో ఉత్సాహం నెలకొంది. ప్రజలే కాంగ్రెస్ బలం, ప్రజలే మా ఆశ్రయం అని ఇర్ఫాన్ బాషా స్పష్టం చేస్తూ, కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ అప్పపోగుల ఎల్లయ్య, నాయకులు మౌలాలి, ఖలందెర్, గౌస్, చెన్నూరు అబ్బాస్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మహాత్మా గాంధీ 156 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ ఐ మహేష్ లు కాన్ఫరెన్స్ హాల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస, సిద్ధాంతాలను ఆయుధాలుగా స్వతంత్ర ఉద్యమంలో శాంతియుత సమాజ స్థాపనలో కీలకపాత్ర పోషించిన మహాయుడు మహాత్మా గాంధీజీ అని, భారతదేశానికి స్వతంత్రాన్ని తెచ్చి పెట్టిన గాంధీజీని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కిలివేటి, వైసీపీ నేతలు



నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: ఆంధ్రప్రభ దినపత్రిక నాయుడుపేట పట్టణ విలేకరి ప్రవీణ్ కుమార్ రెడ్డి వివాహ రిసెప్షన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నేతలతో కలిసి నూతన వధూవరులైన మద్దాల ప్రవీణ్ కుమార్ రెడ్డి,లక్ష్మీ మౌనికలను ఆశీర్వదించారు. అలాగే వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి,నాయుడుపేట పట్టణ వైసీపీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి,నాయుడుపేట మండలం వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ షేక్ షబ్బీర్, ఆంధ్రప్రభ రాయలసీమ ఇంచార్జ అద్దూరి రవి వైసీపీ నాయకులు గంధవల్లి సిద్దయ్య,పేర్నాటి రాహుల్,షేక్ రహంతుల్లా పలువురు నాయకులు వధూవరులను ఆశీర్వదించారు.

## మాతా శిశు సంరక్షణలో పురుషులూ భాగస్వాములు కావాలి

- ఐసీడీఎస్ సూపర్ వైజర్ భారతి



అనంతపురం రూరల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: తల్లీబిడ్డకు పోషకాహారంతో పాటు వారి సంరక్షణా బాధ్యతలో పూర్తి స్థాయిగా పురుషులూ భాగస్వాములు కావాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ భారతి అన్నారు. రూరల్ ప్రాజెక్టు పరిధిలోని సోములదొడ్డి అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ ఉమా శంకరమ్మ ఆదేశాలతో పోషణ మాసోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా 'పురుషుల భాగస్వామ్యం-పోషణ ఛాంపియన్లుగా' పలువురిని సత్కరించారు. ప్రతి నెలా నిర్వహించే పోషణ వేడుక కార్యక్రమాలలో పురుషులు కూడా పాల్గొనేలా అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మహిళ మృతి



మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మదనపల్లె మండలంలో జరిగింది. తాలుకా పోలీసుల కథనం మేరకు.. పుంగనూరుకు చెందిన ముని లక్ష్మమ్మ(50) అలియాస్ చిన్న పాప మదనపల్లె మండలం, వలసపల్లె దగ్గరున్న గ్రీన్ వ్యాలీ స్కూల్లో ఆయాగా పనిచేస్తోంది. ఈ క్రమంలో రాత్రి రోడ్డు దాటుతున్న క్రమంలో అటుగా వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## వృద్ధుడి ఆత్మహత్య



మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: కుటుంబ సమస్యలతో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా సిఐ కళా వెంకట్రమణ కథనం మేరకు. కొత్తపల్లి పంచాయతీ, రంగారెడ్డి కాలనీ చెందిన నర్సింహులు (69) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రులలో చూపించిన జబ్బు నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించినా పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్యను అడ్డుకున్న పోలీసులు



మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: కుటుంబ సమస్యలతో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు .. కలకడ మండలం, మొరమ్మీద పల్లెకు చెందిన రెడ్డిశేఖర్ నాయుడు గత కొన్నేళ్ల క్రితం కుటుంబంతో సహా మదనపల్లెకు వలస వచ్చాడు. అద్దె ఇంట్లో ఉంటూ, ఓ హెూటల్ లో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుంబంలో నెలకొన్న సమస్యలతో విసిగిపోయి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం స్థానిక కదిరి రోడ్డులోని బ్రహ్మంగారి మఠం వద్ద ఉన్న ఓ సెల్ టవర్ ని ఎక్కి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు అక్కడికి చేరుకొని బాధితున్ని ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కౌన్సిలింగ్ ఇచ్చి స్టేషన్ కు తీసుకెళ్లారు. అనంతరం కుటుంబ సభ్యులను స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నేత షబ్బీర్



నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నాయుడుపేట మున్సిపల్ నాయుడుపేట చైర్పర్సన్ కటకం దీపిక ల తోపాటు వైసీపీ నాయకులకు,నియోజకవర్గ ప్రజలకు సూళ్లూరుపేట నియోజకవర్గ వైసిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఓర్పు, సహనం, నిజాయితీతో జీవిస్తే ఎప్పటికైనా విజయం వరిస్తుందని, విజయదశమి పండుగ అంతరార్థమని,ప్రజలందరూ విజయదశమి స్ఫూర్తితో తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని షేక్ షబ్బీర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆటో కార్మికుడికి న్యాయం చేయాలి : సీఐటీయూ




పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: పత్తికొండ పట్టణంలో సెప్టెంబర్ 30వ తారీకు మధ్యాహ్నం 2:30 నిమిషాలకు హెవీ లోడు గల లారీ బ్రేకులు ఫెయిల్ అయి ఆటో స్టాండ్ లో ఆగి ఉన్న ఆటోను గుద్దడంతో AP39UG-2320 గల ఆటో పూర్తిగా పాడవడంతోపాటు ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలు ఒక చిన్న పాప మరణించడం జరిగింది పోలీసులు కేసు నమోదు చేసుకుని నేటికీ నాలుగు రోజులు అవుతున్న సంబంధిత లారీ ఓనర్ను అరెస్టు చేయలేదని వెంటనే లారీ ఓనర్ను అరెస్టు చేసి ఆటోలో మరణించిన వారితో పాటు పాడైపోయిన ఆటో కార్మికున్ని కూడా ఆదుకోవాలని శుక్రవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆటో కార్మికసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## గోరంట్లలో దొంగల హల్ చల్






గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: గోరంట్ల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం అర్ధరాత్రిలో దొంగలు హల్ చల్ చేశారు,ఆర్టీసి బస్టాండ్ కు వెళ్ళే దారిలో ఉన్న విజీ మెస్ లో మళ్ళీ దొంగలు రాత్రిలో ప్రయత్నం చేసిన సంఘటన సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. అలాగే పట్టణంలోని మైనారిటీ శాదీ మహల్, గోరంట్ల బాలుర హైస్కూల్ ఎదుట కాపురం ఉంటున్న అయాజ్ ఖాన్ కుటుంబ సభ్యులు బయటకు రాకుండా బయట గడి వేసి ఒక బజాజ్ పల్సర్ 150 (మోటర్ బైక్) ఏ పి 39 ఆర్ జడ్ 5317 నంబర్ పల్సర్ 150, నలుపు రంగు వాహనం ఎత్తుకెళ్లారు, అలాగే కదిరిరోడ్డులోని పెట్రోల్ బంకు ఎదుట మరో పల్సర్ వాహనమును ఎత్తు కెళ్ళేందుకు ప్రయత్నించగా శబ్దం రావడంతో వాహన యజమాని దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు సమాచారం, అయితే మరికొన్ని ప్రాంతాల్లో దొంగలు తిరిగినట్లు తెలిసింది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

# అనంతకు రాష్ట్రస్థాయి స్వచ్ఛ అవార్డు

### మున్సిపాలిటీ విభాగంలో తాడిపత్రిని వరించింది

### జిల్లా స్థాయిలో వివిధ క్యాటగిరీలకు సంబంధించి మొత్తం 54 అవార్డుల ప్రకటన - అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ వెల్లడి





అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, అక్టోబర్ 3: – మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ రెండవ తేదీన గురువారం జరిగే స్వచ్ఛభారత్ దివస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర అవార్డులను ప్రకటించడమైనదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. అనంతపురం జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఒక అవార్డు రావడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ మున్సిపాలిటీ కింద అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డు రావడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో వివిధ క్యాటగిరీలకు సంబంధించి మొత్తం 54 అవార్డులను ప్రకటించడమైనదని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాస్థాయి అవార్డుల ప్రధానోత్సవం (సెర్మని) అక్టోబర్ 6వ తేదీన జిల్లాయందు నిర్వహించడం జరుగుతుందని, తదుపరి వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

# సత్యసాయి జిల్లాకు 2 రాష్ట్రస్థాయి అవార్డులు

- **జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్**



పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: ఒక మంచి స్వచ్ఛమైన గ్రీన్ శ్రీ సత్య సాయి జిల్లాగా ముందుకు వెళ్లడానికి మనమందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు, గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డులపై జిల్లా కలెక్టర్ పత్రికా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా వారితో మాట్లాడుతూ శ్రీసత్యసాయి జిల్లాలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి గత 15 రోజుల నుండి జరుపుకుంటున్నామని అన్నారు. అక్టోబర్ 2 ఇవాళ గాంధీ జయంతి ఆయన ఎప్పుడూ కూడా గ్రామంలో స్వచ్ఛత, పారిశుద్ధ్యం లక్షణంగా ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. మన పరిసరాలు శుభ్రంగా ఉంటే మన మనసు, ఆలోచనలు కూడా శుభ్రంగా ఉంటాయని నమ్మినటువంటి వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డులు,2025 కు గాను రాష్ట్రస్థాయిలో 2 అవార్డులు వచ్చాయని అన్నారు. స్వచ్ఛ ఇండస్ట్రీస్ లో భాగంగా కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు , బెస్ట్ బెస్ట్ స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ గా ఎస్. దొడ్డప్ప, గురుగుపల్లి గ్రామం, కదిరి మండలానికి వచ్చాయని అన్నారు. రావడం జరిగిందని వీరు రాష్ట్రస్థాయిలో అక్టోబర్ 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులు మీదుగా అవార్డు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే జిల్లా స్థాయిలో కూడా 47 మందికి అవార్డ్స్ జిల్లా కేంద్రంలో మంత్రుల చేతుల మీదుగా అవార్డుల పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇందులో స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ మునిసిపాలిటీ, గ్రీన్ అంబాసిడర్స్, బెస్ట్ ఆఫీసు, బెస్ట్ స్కూలు, అన్ని రకాల సెక్షన్లలో ఉన్నవారికి ఈ అవార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం, గ్రామస్థాయిలో మున్సిపాలిటీ స్థాయిలో ప్లాస్టిక్ ను నిషేధించడం, అలాగే పర్యావరణం మీద అవగాహన పెంచుకోవడం, అందుకని స్కూల్లలో, కళాశాలలో పర్యావరణం పై వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా, మరుగు దొడ్లు లేకపోయినట్లయితే బహిరంగ మలవిసర్జన చేయకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు, సామూహిక మరుగుదొడ్లు ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయని అన్నారు. ఒక మంచి స్వచ్ఛమైన గ్రీన్ శ్రీ సత్య సాయి జిల్లా గా ముందుకు వెళ్లడానికి మనమందరం కృషి చేయాలన్నారు. అందువల్ల ప్రత్యేకంగా ఈ మీడియా సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# బీజేపీలో చేరిన కౌన్సిలర్ రాఘవేంద్ర వర్మ

### కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: రాజంపేట మున్సిపాలిటీ 27 వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ, సినీ దర్శకుడు గాడి శివమణి రెడ్డి విజయదశమి పండుగను పురస్కరించుకొని అమరావతి లోని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగింది. వీరికి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆహ్వానం మేరకు పార్టీలో బిజెపిలో చేరడం జరిగిందని రేనాటి రాఘవేంద్ర వర్మ తెలియజేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో ప్రపంచ స్థాయి దేశంగా ఎదుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరం ఆయనకి సహకరించి దేశాభివృద్ధిలో భాగం కావాలని ఆశించి బిజెపి పార్టీలో చేరడం జరిగిందని శివమణి రెడ్డి తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ బిజెపిలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కేటాయిస్తామన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ, శివమణి రెడ్డికి యువతలో మంచి ఫాలోయింగ్ ఉందని వీరిని పార్టీలోకి ఆహ్వానించడం శుభ పరిణామం అన్నారు. అంతే కాకుండా బిజెపి పార్టీ యువతకి పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే వీరిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాఘవేంద్ర వర్మ, శివమణి రెడ్డి మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని, అలాగే పార్టీ మాకు ఏ బాధ్యతలు అప్పజెప్పినా న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, గుంటూరు జిల్లా జడ్పీ చైర్మన్ పాతూరు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరినీ చల్లంగా చూడు దుర్గమ్మా..!

### పర్వతరెడ్డిగారిపల్లెలోని అమ్మవారికి విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: దుర్గమ్మ తల్లి ప్రజలందరినీ చల్లంగా చూడవమ్మా అంటూ మండలంలోని దిన్నెపాడుగ్రామం పర్వతరెడ్డిగారిపల్లెలో వెలసిన దుర్గమ్మను విజయదశమిసందర్భంగా గురువారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి,తీర్థ ప్రసా దాలు అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూపై ఎల్లవేళలా ఉండాలని, మంచి వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు దిన్నేపాటి గజేంద్ర రెడ్డి,సర్పంచ్ వలీసాబ్, ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, కోనంపేట మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రామాంజులు, మస్తాన్, శ్రీనివాసులు, రామాంజులు, ఓబుల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శుభాన్, అంజి, బోరింగ్ సుబ్బరాయుడు, శ్రీను, గంగయ్య, శ్రీనాథరెడ్డి,చంద్ర ఓబుల్ రెడ్డి, జింకా రెడ్డయ్య,చుక్కా రాంబాబు,ఆంజనేయులు, ఛానల్లి, మోహన్ బాబు,శివనాథ ,వాసు తదితర గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# పచ్చని పుట్టపర్తిని నిర్మిద్దాం : జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్







పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: వనం మనం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం- పచ్చని పుట్టపర్తిని నిర్మిద్దాం మని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు,గురువారం సోషల్ ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద వనం మనం కార్యక్రమంలో భాగంగా సహస్ర మొక్కల పంపిణీ/ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లా లో వనం మనం కార్యక్రమం చేపడు తున్నామని, జిల్లా అధికారులు మరియు ప్రభుత్వ సంస్థలు, ప్రజలు వారి వారి పరిధిలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిందిగా తెలిపారు. తద్వారా జిల్లాలోని గ్రీన్ కవర్ను ఫారెస్ట్ పాలసీ ప్రకారం 33% మాత్రమే కాకుండా జిల్లాలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు 50 శాతం గ్రీన్ కవర్ను సాధించే దిశలో ఉండాలన్నారు,ఇందులో భాగంగా జిల్లా సామాజిక వనవిభాగం వారి సిబ్బందితో ప్రజలకి అవగాహన కల్పిస్తూ వారి వద్ద ఉన్న 15 లక్షల మొక్కలలో ఉన్న నీడ నిచ్చే మొక్కలు, పండ్లను ఇచ్చే మొక్కలు, ఔషధ మొక్కలు, దేవత వృక్షాలను కావలసిన చెట్లను సంబంధిత అధికారుల ద్వారా గాని, మీరు నేరుగా అయినా గాని, మీ యొక్క ఆధార్ కార్డులను అడ్రస్సు మరియు వివరాలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నర్సరీ ఎందు ఇచ్చి మొక్కలను పొందవచ్చునని అన్నారు, తొలుత జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ లు కూడా మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, టిడిపి నేత ఆదినారాయణ, అటవీ శాఖ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# సత్యం, అహింసలను ప్రపంచానికి చాటిన గాంధీ

**రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**జాతిపిత పాటించిన విలువలు సమాజంలో ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: మహాత్మా గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడని, రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా.. గురువారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి.. రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ అనుసరించిన అహింస, సత్యము మరియు ప్రపంచానికి ఆదర్శమన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామ స్వరాజ్యమే దేశ అభివృద్ధికి మూల కారణమని మహాత్ముడు చాటాడన్నారు. జాతిపిత ఆదర్శాలను ఆదర్శంగా తీసుకున్న ప్రధానమంత్రి మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను అమలుచేస్తూ.. దేశాన్ని,





రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని, పౌరులందరూ కూడా స్వచ్ఛత కార్యక్రమాలలో భాగస్వాములై స్వచ్ఛ గ్రామాలు, మరియు పట్టణాలను నిర్మించడంలో భాగస్వాములు కావాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.... నేడు మనం 156 గాంధీ జయంతి ని ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ పాటించిన విలువలు సమాజంలో ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, సత్యం, అహింస మార్గాలను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్‌హాల్లో డిఆర్ఓ మధుసూదనరావు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రామాంజనేయులు, రాయచోటి డిప్యూటీ తాసిల్దార్ వంశీ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో విజయ దశమి వేడుకలు

**పోలీసులకు ,జర్నలిస్టులకు నూతన వస్త్రాలు,మిఠాయిలు పంపిణీ**

గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 3:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆశిస్సులతో గోరంట్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, నిత్యశ్రీ జ్యువెలరీ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ వారి దుకాణంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో బాగంగా గోరంట్ల మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, పోలీసులకు నూతనవస్త్రాలు, స్వీట్‌బాక్స్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళ డైరెక్టర్ సోమశేఖర్, సర్పంచ్ సరోజ నాగేనాయక్, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమ రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, బీసీ





సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జయరామ్, సింగల్ విండో చైర్ పర్సన్ రవి మోహన్, డైరెక్టర్ నబి రసూల్, కలీమ్ ఖాన్ ,బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, జనసేన మండల కన్వీనర్ సంతోష్, మాజీ మెంబెర్ శ్రీనివాసులు, కురబ మహేంద్ర,గంగం పల్లి సుబహన్, మల్లికార్జున, మరెడ్డి పల్లి నరసింహప్ప మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, కురుమాల నరేంద్ర, శ్రీకాంత్, మామిడి కాయలహరి, ఆది, బండా మహేష్ ,గడ్డం ప్రభాకర్, ప్రతాప్ నాయుడు, డీలర్ మల్లేష్ రమేష్ కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## 6న జిల్లా కలెక్టరేట్ ముట్టడి

పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు, వడ్ల సర్వేష్ అధ్యక్షతన పామిడి కొండాపురం రోడ్డు, దివ్యాంగుల కమిటీ హాల్ నందు ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ మంజూరుకు ఈ నెల 6వ తేది సోమవారం రోజున అనంతపురం కలెక్టరేట్ నందు దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. ముందుగా అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ నుంచి ర్యాలీగా బయలుదేరి అనంతపురం కలెక్టర్ ఆఫీస్ దగ్గరకు చేరుకోవడం జరుగుతుంది. తరువాత అక్కడ సమావేశమై కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పామిడి మండలం వికలాంగులు తర్వాత గుంతకల్ నియోజకవర్గ నుంచి పెద్ద మొత్తంలో వికలాంగులు వచ్చి ఈ కార్యక్రమానికి తరలి రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఆర్డిటి ఆర్డిటిసంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ (ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) విదేశీ నుంచి వచ్చే నిధులు ఆగిపోవడంతో సంస్థ కార్యకలాపాలు స్తంభించకపోయిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు పెద్ద ఎత్తున దర్నా కార్యక్రమానికి రావడం జరుగుతుంది. దివ్యాంగులతోపాటు కుల సంఘాలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వవలసిందిగా గుంతకల్ నియోజకవర్గ అధ్యక్షుడు వడ్ల సర్వేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షుడు సర్వేష్, పామిడి



మండల అధ్యక్షుడు కేశవాచారి, ఉపాధ్యక్షుడు నీలూరు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి శివన్న, మరియు నాగభూషణ, నరసింహులు, రహంతుల్లా, వడ్డే లక్ష్మయ్య, మల్లికార్జున, కేశవ ఓబుళపతి, సుధాకర్, హనుమాన్ బాబు ఇతర దివ్యాంగులు పాల్గొనడం జరిగింది.



## మైనర్ల డ్రైవింగ్‌పై ఉక్కుపాదం : 110 వాహనాలు స్వాధీనం

**తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ - నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు: డీఎస్పీ**

మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: రోడ్డు భద్రతను, ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో అన్నమయ్య జిల్లా పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజన్‌లో మైనర్ల డ్రైవింగ్‌పై మూడురోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మదనపల్లె డీఎస్పీ ఎస్.మహేంద్ర పర్యవేక్షణలో 110 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 18 ఏళ్లలోపు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్, స్టంట్స్ చేయడం వంటి సంఘటనలు పెరిగడంతోపాటు వాహనాలలో సైలెన్సర్ ఆల్టరేషన్లు, బాడీ మాడిఫికేషన్లువంటి అక్రమ మార్పులుచేసి, రోడ్లపై ప్రమాదకరంగా ప్రవర్తిస్తుండడంతో రోడ్డు ప్రమాదాలకు దారి తీస్తోంది. ఈ నిర్లక్ష్యంవల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి, అమూల్యమైన ప్రాణనష్టం జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. శుక్రవారం స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించిన మైనర్లను, వారి తల్లిదండ్రులను డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి, డీఎస్పీ ఎస్.మహేంద్ర ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్ నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్ చేయడం మోటార్ వెహికిల్స్ యాక్ట్ ప్రకారం నేరమని, మైనర్ వాహనం నడిపితే, ఆ వాహన యజమానులైన తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ ఆల్టరేషన్లు చేసిన వారిపై కేసులు నమోదవుతాయని, మైనర్లు ప్రమాదానికి కారకులైతే బీమా చెల్లదని, ప్రమాదంలో నష్టపోయిన వారికి పరిహారం పొందే అవకాశం ఉండదని తెలిపారు. అనుభవం లేని రాష్ డ్రైవింగ్ వల్ల వాహనం నియంత్రణ తప్పి ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతాయని, మైనర్ల నిర్లక్ష్యం వల్ల డ్రైవర్ మాత్రమే కాకుండా, పాదచారులు, ఇతరులు కూడా బలవు తారని వివరించారు. చిన్న వయసులో జరిగే ప్రమాదాలు శాశ్వత దివ్యాంగత్వానికి లేదా ప్రాణ నష్టానికి దారితీస్తా యని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల నిర్లక్ష్యంగా పరిగణించబడుతుందని, పిల్లలకు చట్టబద్ధమైన వయసు వచ్చేవరకు వాహనాలు ఇవ్వకుండా కఠిన పర్య వేక్షణ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ, మహ్మద్ రఫీ, ఎస్ఐలు అన్సర్ బాష, రహీ ముల్లా, దిలీప్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల భద్రత, భరోసా కల్పిస్తూ విజిబుల్ పోలీసింగ్





అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం నుండీ విజిబుల్ పోలీసింగ్ చేపట్టి వాహనాల తనిఖీలు నిర్వహించారు ఆయా పోలీసులు.ఆటోల ఓవర్లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, తదితరాలపై చర్యలు తీసుకున్న పోలీసులు.. ఉల్లంఘనదారులకు ఓజరిమానా విధింపు మరియు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ప్రతీ ఒక్కరూ ధరించి సేఫ్టీగా ప్రయాణం చేయాలంటూ హెల్మెట్ ప్రాముఖ్యత గురించి చైతన్యం చేశారు.ప్రజల భద్రత, భరోసా కల్పిస్తూ విజిబుల్ పోలీసింగ్, నేరాలు జరగకుండా కట్టడి చేస్తూ నిఘా వేసారు.

## జెడ్పీలో గాంధీజీకి మహా నివాళి

- **మహాత్ముని ఆశయాలను ఉద్యోగులు ముందుకు తీసుకెళ్లాలి**
- **ఉమ్మడి అనంతపురం జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపు**



అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, అక్టోబర్ 3: జాతిపిత మహాత్మా గాంధీ ఆదాయాలను జెడ్పీ ఉద్యోగులు తమ వంతుగా ముందుకు తీసుకెళ్లాలని ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ 156వ జయంతిని పురస్కరించుకుని అనంతపురంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఉద్యోగులనుద్దేశించి ఆమె తన ప్రసంగాని కొనసాగిస్తూ.. ప్రపంచ దేశాలలో గొప్ప చరిత్ర కలిగినది మన భారత దేశమని, అలాంటి గొప్ప దేశ చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయే వ్యక్తి మహాత్మాగాంధీ అని కొనియాడారు. దేశ ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ జీవితాలు ఎందరో యోధుల త్యాగ ఫలమని, వారిలో గాంధీ అగ్ర స్థానంలో ఉంటారని తెలిపారు. గాంధీజీ ఆశయాలను ఉద్యోగులు అందరూ పాటించాలని, కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ "స్వచ్ఛ జిల్లా ప్రజా పరిషత్" గా తీర్చిదిద్దే భాద్యత, ప్రతి ఒక్క ఉద్యోగి ప్రాధమిక కర్తవ్యంగా భావించాలని సూచించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి సుబ్బయ్య, పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ



లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం అక్టోబర్ 3: సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా జ్వరాలను నియంత్రించవచ్చని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు. శుక్రవారం పందిళ్ళపల్లి గ్రామాలలో ప్రజలకు ఫ్రైడే డ్రైడే పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలోనూ నీరు నిల్వ ఉంటే లార్వా తప్పనిసరిగా చేరుతుందని ప్రతి ఇంటి మరుగుదొడ్డిలో ఉన్న నీటిని తొట్లను శుభ్రం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలన్నారు. దోమల వలన మలేరియా వ్యాధి వ్యాపిస్తుందని దీనివల్ల శరీరంపై దద్దులు రక్తకణాలు తగ్గి తలనొప్పి నీరసం వాంతులు వికారం ఇవన్నీ లక్షణాలు ఉంటాయన్నారు. అంతే కాకుండా డెంగ్యూ జ్వరం వచ్చినప్పుడు రక్త కణాలు తగ్గి కీళ్ల నొప్పులు వస్తాయన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకోవాలన్నారు. ఊరు బయట పేడ దిబ్బలు వేయకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రిజ్వాన్ బేగ్ సి హెచ్ ఓ రవీంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఓబులేష్ ఆరోగ్య కార్యకర్తలు సుభాషిని శైలజ ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## రేపు పారా స్విమ్మింగ్ పోటీలు

లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: ఈనెల 5వ తేదీన జిల్లాస్థాయి వికలాంగులకు పారా స్విమ్మింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పార స్పోర్ట్స్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ఉమ్మడి కడప మున్సిపల్ మైదానం నందు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి ఈ నెల 7వ తేదీన రాష్ట్రస్థాయి పారా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ ఏలూరులో నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు. ఆసక్తి ఉన్న వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## రసాభాసగా సర్వసభ్య సమావేశం




పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయము నందు ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో తేజోష్ణ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు సూపర్ సిక్స్ విజయాల గురించి ప్రసంగిస్తుండగా అందుకు వైసిపి సర్పంచులు ఎంపీటీసీలు అడ్డుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తి చేసుకున్న సూపర్ సిక్స్ హామీలు పూర్తిగా నెరవేర్చలేదని కేవలం ప్రచారాల ఆర్భాటమే గాని ప్రజల ఉపయోగకరమైన పనులు నెరవేర్చలేదన్నారు. దీంతో కొద్దిసేపు రసాభాసగా సమావేశం మారినది. తదుపరు శాఖాపరంగా అధికారులు వారి వారి కార్యక్రమాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజష్ణ, డిప్యూటీ ఎంపీడీవో అస్వర్తనాయుడు,ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి,ఏపీవో ఆదినారాయణమ్మ, ట్రాన్స్కో ఏఈ మధుసూదన్ రావు, రక్షణ శాఖ అటవీ శాఖ ఎక్స్చేంజ్ శాఖ, సర్పంచులు ఎంపీటీసీలు టెక్నికల్, ఇంజనీరింగ్ పంచాయతీ కార్యదర్శులు విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు గోరంట్ల మండల బీజేపీ అధ్యక్షుడు బోయ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు, అలాగే పూల మాలలు వేసి ఆయన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ గంగాధర్, బజంత్రీ శంకర, నాగరాజు యాదవ్, కొత్తిమీర వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ రామాంజనమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు

- స్వచ్ఛతను ప్రజలందరూ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాకు రెండు రాష్ట్రస్థాయి అవార్డులు రావడం సంతోషకరమని, స్వచ్ఛతను ప్రజలందరూ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ ఆవరణలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం అనంతరం స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పై పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి స్వచ్ఛతకు ప్రాముఖ్యతనిస్తూ ప్రతి నెల మూడో శనివారాన్ని స్వచ్ఛత రోజుగా జరుపుకుంటున్నామన్నారు. ఒక్కో నెల ఒక్కొక్క ఇతివృత్తంతో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో సంవత్సరాల నుండి చేపడుతున్నాయని పేర్కొన్నారు. 2025వ సంవత్సరం జనవరి నుండి స్వచ్ఛత కార్యక్రమం ఒకరోజు మాత్రమే కాకుండా స్వచ్ఛత పక్వాడగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలందరూ స్వచ్ఛతను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవడమే అన్నారు. ఒకరోజు శ్రమదానం చేసి నిలిపివేయడం కాకుండా మన జీవితంలోని ప్రతి అంశంలో స్వచ్ఛతను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి సంబంధించి అవార్డులను ప్రకటించిందని, మన అన్నమయ్య జిల్లాకు రాష్ట్ర స్థాయిలో 02 అవార్డులు రావడం జరిగిందన్నారు. అలాగే జిల్లా స్థాయిలో 49 అవార్డులు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ అవార్డులను అక్టోబర్ 06వ తేదీ రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలలో జరిగే కార్యక్రమాలలో ఇవ్వడం జరుగుతుందన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గింపు



లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: సూపర్ జిఎస్టి 2.0 ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల పన్ను భారం తగ్గి రైతు కుటుంబాలకు నేరుగా లాభం కలుగుతుందని వ్యవసాయ సహాయ సంచాలకుడు జయరాణి, ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో ఆవరణలో అన్ని శాఖల అధికారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుకు ఉత్పత్తి వ్యయం తగ్గి పంటలు దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ మార్కెట్లో పారదర్శకత పెరిగి రైతు ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. పాత జీఎస్టీ విధానంలో రైతులకు ఐదు శాతం నుండి 18% వరకు పన్ను రేట్లు గతంలో ఉండేదని ప్రస్తుతం సూపర్ జీఎస్టీ 2.0 ద్వారా జీరో నుండి ఐదు వరకు మాత్రమే పని రేట్లు ఉంటుందన్నారు. జీఎస్టీలు తగ్గిన విధానం ప్రజలకు కూడా అవగాహన కల్పించాలన్నారు. రైతు సంక్షేమం వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెంపు మార్కెట్ సులభతరం చేయడం లక్ష్యంగానే ఈ సూపర్ జీఎస్టీ 2.0 అని తెలియజేశారు. ప్రతిఒక్కరు గ్రామాలలో రైతులకు ప్రజలకు సూపర్ జిఎస్టిపై వివరించాలన్నారు. ఈవోపీఆర్డి ఉషారాణి ఎంఈఓ చక్రే నాయక్ ఏపీఎం నిరంజన్ ఏవో రాజకుమారి డ్వాక్రా మహిళలు, వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొండపేట హైస్కూల్‌లో క్రీడా పోటీలు



చెన్నూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అండర్ 14, 17, విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల క్రీడా పోటీలలో భాగంగా ఈనెల ఆరవ తేదీన టోర్నమెంట్ సెలక్షన్లు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సుబ్బరామయ్య, రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ క్రీడా పోటీలలో ముఖ్యంగా అథ్లెటిక్స్, బ్యాట్మింటన్, చెస్, కబ్బడి, ఖోఖో, వాలీబాల్, యోగ వంటి క్రీడా పోటీలకు సంబంధించిన ఎంపికలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఇందులో అండర్ 14, అండర్ 17, వయసులకు సంబంధించిన విద్యార్థులు హాజరుకావాలని వారు తెలిపారు. ఈ పోటీలను ను చెన్నూర్ మండల కోర్డినేటర్, ఫిజికల్ డైరెక్టర్ లు గా రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలంకి గణేష్ బాబు, చిన్న మాచుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రతాప్ రెడ్డి, చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సుబ్బమ్మ, చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల రాజగోపాల్ లు వ్యవహరిస్తారని ఈ క్రీడలను, రామనపల్లె ప్రధానోపాధ్యాయులు, కొండపేట ప్రధాన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో కొనసాగుతుందని వారు తెలియజేశారు. ఈ క్రీడా పోటీలలో మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అలాగే ఉన్న ప్రైవేట్, జిల్లా పరిషత్ స్కూల్ క్రీడాకారులు వినియోగించు కోగలరని వారు తెలిపారు.

# సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగరాదు - అన్ని ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్, ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు**





పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో ముందస్తు ప్రణాళికతో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్య సాయి సెంటర్ ట్రస్ట్ సభ్యులు, ఆదేశించారు,శుక్రవారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకుని పుట్టపర్తి పలు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ కలసి ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు తొలుత శ్రీసత్యసాయి మందిరంలో వెస్ట్ గేట్ వద్ద ప్రముఖులు, విదేశీ భక్తులు, ప్రజలు రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా వేరువేరుగా దారులు డివైడ్ చేయాలని పలు సూచనలు జారీ చేశారు. అన్ని ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని తెలియజేశారు. అనంతరం వడ్డీ వంక వద్ద, ఇండస్ట్రియల్ పార్క్ వద్ద హెలిపాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఎత్తు పల్లాలు ఉన్న ప్రాంతాలను చదును చేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీసత్యసాయి ఎయిర్ పోర్ట్ ను సందర్శించి ప్రముఖులు, వివి ఐ పిలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదనంతరం శ్రీసత్యసాయి మందిరంలోని శ్రీనివా గెస్ట్ హౌస్, ప్రైమరీ స్కూల్, హిల్ వివ్యూ స్టేడియం తదితర ప్రాంతాలని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిఎస్పీ విజయ్ కుమార్, డిఆర్డీఏ పిడి నరసయ్య, శ్రీసత్యసాయి ట్రస్ట్ సభ్యులు చలం, టిడిపి నేత ఆదినారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా విజయభాస్కర్ రెడ్డి





అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, " స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్" గా ఎనికైన సందర్భంగా రాజంపేట నియోజకవర్గ నాయకులు గాలివీటి విజయ భాస్కర్ రెడ్డికి ఎంపిక చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో నియోజకవర్గం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు ఆనందాలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు చర్చించుకుంటూ గాలివీటి కుటుంబం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను పక్కనపెడితే వైయస్సార్ కుటుంబంతో దాదాపుగా 40 ఏళ్ల సన్నిహిత సంబంధం ఉండడం వలన పార్టీ గుర్తించి ఈ పదవి ఇవ్వడంతో పలువురు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎన్నడూ తాను ఎలాంటి పదవులను అధిష్టానం వద్ద ఆశించలేదని అయినప్పటికీ అధినాయకుని నమ్ముకుని ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో నాయకులు కార్యకర్తలు అభిమానులు వీరబల్లి భాస్కర్ రెడ్డి అంటే ఒక టైగర్ల గుర్తించడం జరుగుతుందని వీరబల్లి టైగర్ ఎవరంటే గాలివీటి విజయభాస్కర్ రెడ్డి అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి అయిన వైఎస్ఆర్ ను రాజీవ్ పల్లెబాటలో భాగంగా వీరబల్లి మండలానికి తీసుకొచ్చి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా మండలాన్ని రూపురేకలు తీర్చిన ఘనత కూడా గాలివీటి కుటుంబానికి దక్కుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని పలువురు అంటుంటారు. కానీ తన తండ్రి స్వర్గీయ గాలివీటి విశ్వనాథరెడ్డి మాజీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ మండల అభివృద్ధిపైనే దృష్టి సారించే వారిని ఏనాడు కూడా తాను రాజకీయంలో లబ్ధి పొందాలని ధోరణి ఆయనలో లేదని ఇప్పటికీ రాజంపేట నియోజకవర్గంలోని పలువురు నిపుణులు చెబుతుంటారు. అలాంటి కుటుంబానికి ఇలాంటి పదవి చాలా చిన్నదిగా ఉండవచ్చని పలువురు భావించినప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలిచి గుర్తించి పదవిని అప్పజెప్పడంతో తీసుకోవడం జరిగినట్లు తెలుస్తోందని పలువురు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డికి పదవిని ఇవ్వడం పట్ల మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆడపిల్లల లక్కీ డ్రా

## విజేతలకు 50వేలు అందజేసిన గుగ్గిళ్ళ చాణిక్య



చెన్నూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: మండల కేంద్రమైన చెన్నూరు పడమట వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సంఘ సేవ కార్యకర్త. గుగ్గిళ్ళ చాణిక్య. "అమ్మాయి భవిష్యత్తు, నిధి కింద బాలికలు సురక్షితంగా ఉంటే సమాజం సురక్షితంగా ఉంటుంది. అనే నినాదంతో ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా ఆడపిల్లలకు లక్కీ డ్రా లో 50 వేల రూపాయలు. విజయదశమి పురస్కరించుకొని 9-8-2024 నుండి 8-8-2025 సంవత్సరం మధ్య పుట్టిన ఆడపిల్లలకు లక్కీ డ్రా ద్వారా శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి కమిటీ నిర్వాహకులచే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకోసం పాప యొక్క డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆధార్ కార్డు. ఫోన్ నెంబర్. అడ్రస్ పూర్తి వివరాలతో ఆలయ కమిటీకి మండలంలోని ఆడపిల్లల తల్లిదండ్రులు నమోదు చేసుకోవడం జరిగింది. అనుకున్న విధంగా శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో కమిటీ ద్వారా లక్కీ డ్రా నిర్వహించగా ఈ లక్కీ డ్రా లో ఉప్పరపల్లె ఎస్సీ కాలనీకి చెందిన బాలిక ఆద్యశ్రీ తల్లిదండ్రులైన తిప్పని శశి, గోవర్ధన్లకు సంఘ సేవకర్త గుగ్గిళ్ల చాణక్య గెలుపొందిన ఆడబిడ్డకు 50 వేల రూపాయలు శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దేవస్థానం ద్వారా సీఐఎం కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లి శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జష్నేగౌష్ అజం ఆధ్వర్యంలో గ్యార్మి పండుగ





పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: పామిడి పట్టణంలోని దర్గా మసీద్ ఆవరణములో శుక్రవారం గార్మీ(జెండాపండుగ) సందర్భంగా మొదటి రోజున అష్రఫియా సిరిసిల్ల పామిడి వారు ఘనంగా నిర్వహించారు. ఫాతియా, అన్నదాన కార్యక్రమాలు గొప్పగా జరిపించారు. రాత్రి 10 గంటలకు హజరత్ సయ్యద్ మహమ్మద్ అష్రఫీయా ఉత్తర ప్రదేశ్ లోని (ఖాచ్ చా షరీఫ్ (భయాన్) ఉపదేశంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు హిందువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆలూరు మండలంలోని అల్లావలి సాహెబ్ వారి ఉరుసు ఉత్సవాల్లో పాల్గొనండి

**అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు - టీడీపీ కార్యాలయంలో ఉరుసు ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ**

**కుల, మతాలకతీతంగా ప్రార్థించే దేవుడు అల్లావలి సాహెబ్.. ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, అక్టోబర్ 3: రాయలసీమలో ప్రసిద్ధి చెందిన హజరత్ సయ్యద్ అల్లావలి సాహెబ్ వారి ఉరుసు ఉత్సవంలో కులమతాలకతీతంగా పాల్గొనాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. అల్లావలి దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటిని అర్బన్ టీడీపీ కార్యాలయంలో కలిశారు. ఉరుసు ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతం ఆయన చేతుల మీదుగా ఉరుసుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆలూరు సమీపంలోని గట్టుమల్లయ్య కొండ వద్ద వెలిసిన అల్లావలి సాహెబ్ దర్గా ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఇక్కడ కుల, మతాలకు అతీతంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు కొలుస్తుంటారన్నారు. భక్తుల కష్టాలు, కోర్కెలు తీర్చే స్వామి పూజలందుకుంటున్నారన్నారు. అల్లావలి సాహెబ్ ఉరుసు ఉత్సవాలకు రాయలసీమలోనే ఒ?క ప్రత్యేకత ఉందన్నారు. ఈనెల 19 నుంచి 22వరకు జరిగి ఈ ఉరుసు ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. ఈనెల 19వ తేది ఆదివారం ఉదయం జెండానిషానితో ఉరుసు ఉత్సవాలు ప్రారంభమవుతాయని.. 20న గంధం, 21న ఉరుసు, 22న జియారత్ ఉంటుందని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా అభివృద్ధి కమిటీ నిర్వాహకులు లింగమయ్య స్వామి, ప్రభాకర్, సూర్యనారాయణ, రసూల్ ఖాన్, పవన్ కుమార్, మల్లికార్జున, మున్నా, బోయ నాగ, లచ్చన్న, అనంతపురం అల్లావలి దర్గా బృందం తదితరులు పాల్గొన్నారు.

# 24న గ్రాండ్ లాంచ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, వరుసగా బ్లాక్ బస్టర్ విజయాలతో దూసుకుపోతున్నారు, ప్రతి కొత్త రిలీజ్ తో తన రికార్డులను తిరగరాస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హిస్టారికల్ ఎపిక్ చఔఃఐ111 ను ఆయన పుట్టినరోజున అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం సెన్సేషనల్ హిట్ వీరసింహా రెడ్డి తర్వాత బాలకృష్ణ గోపీచంద్ మలినేనితో కలిసి చేస్తున్న రెండవ చిత్రం. ప్రస్తుతం ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ పెద్దిని నిర్మిస్తున్న నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మాణంలో, చఔఃఐ111 ను వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో నిర్మించనున్నారు. విజయ దశమి శుభ సందర్భంగా, చఔఃఐ111 నిర్మాతలు ఈ చిత్రం ప్రారంభానికి ముహూర్తం ప్రకటించారు. అక్టోబర్ 24న గ్రాండ్ ఓపెనింగ్ వేడుక జరగనుంది. మొదటిసారిగా, దర్శకుడు గోపీచంద్ మలినేని హిస్టారికల్ ఎపిక్ జానర్ లో సినిమా చేస్తున్నారు, తనదైన ముద్ర వేసిన మాస్ అప్పీల్‌ను కొత్త జానర్ కి తీసుకువస్తున్నారు. కమర్షియల్ గా బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో పేరుగాంచిన గోపీచంద్ మలినేని ఇప్పుడు నందమూరి బాలకృష్ణను ఇంతకు ముందు ఎప్పుడూ చూడని అవతార్ లో చూపించే కథనాన్ని రూపొందిస్తున్నారు. గొప్ప చారిత్రక నేపథ్యంలో సెట్ చేయబడిన ఈ చిత్రం, ఇంటెన్స్, ఎమోషన్, యాక్షన్, అద్భుతమైన విజువల్స్, లార్జర్ దెన్ లైఫ్ గా ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం



ప్రీ-ప్రొడక్షన్ చివరి దశలో వుంది. సహాయక తారాగణం, సాంకేతిక సిబ్బంది వివరాలను మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

**తారాగణం:** నందమూరి బాలకృష్ణ

# మన శంకరవరప్రసాద్ గారుతో..

మెగాస్టార్ చిరంజీవి తన అప్ కమింగ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ "మన శంకరవ ప్రసాద్ గారు" తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక. ఈ ప్రాజెక్ట్‌ను షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్‌తో కలిసి గ్రాండ్ కాన్వాస్‌పై నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు.

దసరా సందర్భంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' ప్రోమోను రిలీజ్ చేశారు. ఈ ఆల్బమ్‌ని స్పెషల్ కాన్సెప్ట్ డిజైన్ చేశారు. ప్రతి పాటకీ మెగాఅన్న ప్రిఫిక్స్ జోడించి మెగా గ్రేస్, మెగా స్వాగ్, మెగా మాస్ అంటూ క్యురియాసిటీ క్రియేట్ చేశారు. ఈ ఐడియా ఫ్యాన్స్, మ్యూజిక్ లవర్స్‌ని ఆకట్టుకుంది. ఈ ఏడాది సంక్రాంతికి సంక్రాంతి కి వస్తున్నాం ఆల్బమ్‌తో సంచలనం సృష్టించిన మ్యూజిక్ సెన్సేషన్ భీమ్స్ సిసిరోలియో, ఇప్పుడు మరోసారి పండుగ సందడి క్రియేట్ చేసే చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌తో రాబోతున్నారు. ఈ ఉదయం రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో అనిల్ రవిపూడి స్టైల్‌లోని సరదా టచ్, అలాగే లెజెండరీ సింగర్ ఉదిత్ నారాయణ్ పాడిన ఫస్ట్ సింగిల్ మీసాల పిల్లని పరిచయం చేశారు. వీడియోలోని క్విర్కీ ప్రెజెంటేషన్ నవ్వులు పంచి మ్యూజిక్ ఫీవర్‌కి స్టేజ్ రెడీ చేసింది. మెగా గ్రేస్ ట్రాక్ ప్రోమోగా వచ్చిన మీసాల పిల్ల ఫ్రెష్‌గా, ఎనర్జిటిక్‌గా, ఫస్ట్ బాల్ కే సిక్స్ కొట్టినట్లుగా ఉంది. నాస్టాల్జియా, మెలొడీ, యూనివర్సల్



అపీల్‌ని కలిపిన ఈ సాంగ్ అందరికీ నచ్చే హిట్ ట్యూన్ అవ్వడం ఖాయం. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సహ రచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు. వ్యవహరిస్తున్నారు. మన శంకరవరప్రసాద్ గారు 2026లో సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానుంది.

**నటీనటులు:** మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్

# గ్రాండ్ లాంచ్



మాన్ ఆఫ్ ది మొమెంట్, వరుస సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్లతో తెలుగు సినిమా ప్రేక్షకులను అలరిస్తున్న వెర్సటైల్ యాక్టర్ నాని, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తన భారీ చిత్రం చఔజీనితి34ని అనౌన్స్ చేశారు. ఇది ఒక అంబిషస్ సినీమాటిక్ జర్నీకి ఆరంభం. ఈ పవర్‌ప్యాక్ ప్రాజెక్ట్‌కి 'ఓజీ' మెగా బ్లాక్‌బస్టర్‌తో భారీ విజయాన్ని అందుకున్న స్టైలిష్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్ వెంకట్ బోయనపల్లి (నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్), అలాగే నాని స్వంత నిర్మాణ సంస్థ యూనానిమస్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ కాంబినేషన్ గ్రాండ్ స్కేల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి గ్యారంటీ ఇస్తోంది. దసరా శుభ సందర్భంగా ఈ సినిమా లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకకు విక్టరీ వెంకటేష్ హాజరై, ఫస్ట్ క్లాప్ కొట్టి బెస్ట్ విషెష్ అందించారు. నాని తండ్రి రాంబాబు ఘంటా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, నాని, నిర్మాత వెంకట్ బోయనపల్లి కలిసి స్క్రిప్ట్‌ను దర్శకుడు సుజీత్‌కి అందించారు. ఫస్ట్ షాట్ కి దర్శకులు రాహుల్ సంకృత్యాన్, శ్రీకాంత్ ఒదెల, శౌర్యువ్ కలిసి గౌవర దర్శకత్వం వహించారు. ఈ వేడుకకు దర్శకుడు రామ్ జగదీష్, నిర్మాత సుధాకర్ చెరుకూరితో పాటు పరిశ్రమలోని ప్రముఖులు హాజరయ్యారు. చఔజీనితి34 నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం. ప్రపంచ స్థాయి ప్రొడక్షన్, టెక్నికల్ విలువలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం విజువల్ స్పెక్టకిల్‌గా నిలవనుంది. యాక్షన్, ఎమోషన్, నాని సిగ్నేచర్ హ్యూమర్ మేళవింపుతో అన్ని వయసుల ప్రేక్షకులకు నచ్చే యూనివర్సల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది. స్క్రిప్ట్‌లో యాక్షన్, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్‌ని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తూ, నానిని ఎప్పుడూ చూడని పాత్రలో చూపించబోతున్నారు సుజీత్. ఈ ప్రాజెక్ట్ ప్రతీ ఎలిమెంట్ హయ్యెస్ట్ స్టాండర్డ్స్‌కి చేరుకునేలా తీర్చిదిద్దుతామని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు.

చఔజీనితి34 కోసం అభిమానులు మాత్రమే కాదు, పరిశ్రమ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. అద్భుతమైన టీమ్, గ్రాండ్ స్కేల్ కలిగిన ఈ ప్రాజెక్ట్ రాబోయే ఏడాది మోస్ట్ ఎవైటెడ్ తెలుగు చిత్రాల్లో ఒకటిగా నిలవనుంది,



# రాహుల్, జురెల్, జడేజా సెంచరీలు

## - ఇండియా 448/5 - వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 162ఆలౌట్



అహ్మదాబాద్: వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా బ్యాటర్లు రాహుల్, జురెల్, జడేజా సెంచరీలతో కదం తొక్కారు. దీంతో రెండోరోజు ఆట ముగిసేసరికి టీమిండియాకు భారీ ఆధిక్యం లభించింది. దీంతో వెస్టిండీస్‌పై తొలి టెస్టులో టీమిండియా పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్‌ను 162పరుగులకే పరిమితం చేసిన టీమిండియా.. అనంతరం భారత బ్యాటర్లు ముగ్గురు శతకాలతో రాణించడంతో 5వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసింది. కెఎల్ రాహుల్(100), జురెల్(125)కి తోడు జడేజా(104నాటౌట్) క్రీజ్‌లో ఉన్నాడు. అనుభవం లేని కరీబియన్ బౌలింగ్ దళానికి చుక్కలు చూపించిన జురెల్, జడేజా జట్టు స్కోర్‌ను 400 దాటించారు. జురెల్ ఔటైనా వాషింగ్టన్ సుందర్(9 నాటౌట్) క్రీజులో కుదురుకోవడంతో రెండో రోజు ఆట ముగిసే సరికి గిల్ సేన 286 పరుగుల ఆధిక్యంలో ఉంది.

ఓపెనర్లు కేఎల్ రాహుల్(100), యశస్వీ జైస్వాల్ విండీస్ బౌలర్లను ఉతికేస్తూ గట్టి పునాది వేశారు. మొదటి వికెట్‌కు 68 పరుగులు రాబట్టిన ఈ ద్వయాన్ని జైడెన్ సీల్ విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన సాయిసుదర్శన్(7)ను రోస్టన్ ఛేజ్ ఎల్బీగా వెనక్కి పంపగా 90కే రెండు వికెట్లు పడ్డాయి. ఆదశలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(50), ధ్రువ్ జురెల్(125)అండగా ఇన్నింగ్స్ నిర్మించాడు రాహుల్. తనదైన షాట్లతో అలరించిన అతడు.. గిల్‌తో 90 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. గిల్ ఔటయ్యాక.. యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్(125) సాయంతో చెలరేగిన రాహుల్ టెస్టుల్లో 11వ సెంచరీ సాధించాడు. వర్రికన్ ఓవర్లో రాహుల్ జస్టిన్ గ్రీవ్స్ చేతికి చిక్కడంతో.. ఎట్టకేలకు 218 వద్ద టీమిండియా నాలుగో వికెట్ కోల్పోయింది.

**జురెల్, జడేజా ధనాధన్..**

రిషభ్ పంత్ స్థానంలో తనకు దక్కిన అవకాశాన్ని వికెట్ కీపర్ జురెల్ వినియోగించు కుంటూ.. ధనాధన్ ఆటతో అలరించాడు. అతడికి రవీంద్ర జడేజా (104 నాటౌట్) తోడవ్వడంతో వెస్టిండీస్ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. వీరిద్దరు బౌండరీలతో విరుచుకుపడుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఐదో వికెట్‌కు 206 పరుగులు జోడించి ఆధిక్యాన్ని పెంచారు. మూడో సెషన్‌లో జురెల్ ఔటైన కాసేపటికే జడ్డూ ఈ ఫార్మాట్‌లో ఆరో శతకం పూర్తి చేసుకున్నాడు. వాషింగ్టన్ సుందర్ వికెట్ల నష్టానికి పరుగులు చేసిన భారత్ ఆధిక్యంతో మ్యాచ్‌ను శాసించే స్థితిలో నిలిచింది. వెస్టిండీస్ బౌలర్లు ఛేస్‌కు రెండు, పియరీ, వర్రికన్, సీల్స్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

**స్కోర్‌బోర్డు**

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)హోప్ (బి)సీల్స్ 36, కెఎల్ రాహుల్ (సి)గ్రీవ్స్ (బి)వర్రికన్ 100, సాయిసుదర్శన్ (ఎల్‌బి)ఛేస్ 7, గిల్ (సి)గ్రీవ్స్ (బి)ఛేస్ 50, జురెల్ (సి)హోప్ (బి)పియరీ 125, జడేజా (బ్యాటింగ్) 104, సుందర్ (బ్యాటింగ్) 9, అదనం 17. (128ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 448పరుగులు.

వికెట్ల పతనం: 1/68, 2/90. 3/188, 4/218, 5/424

**బౌలింగ్:** సీల్స్ 19-2-53-1, లియనే 15-0-38-0, గ్రీవ్స్ 12-4-59-0, వర్రికన్ 29-5-102-1, పియరీ 29-1-91-1, ఛేస్ 24-3-90-2.

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: క్యాంప్‌బెల్ (సి)జురెల్ (బి)బుమ్రా 8, చంద్రపాల్ (సి)జురెల్ (బి)సిరాజ్ 0, అథంజే (సి)రాహుల్ (బి)సిరాజ్ 12, కింగ్ (బి)సిరాజ్ 13, ఛేస్ (సి)జురెల్ (బి)సిరాజ్ 24, హోప్ (బి)కుల్దీప్ 26, గ్రీవ్స్ (బి)బుమ్రా 32, పియరీ (ఎల్‌బి)సుందర్ 11, వార్రికన్ (సి)జురెల్ (బి)కుల్దీప్ 8, జాన్ లయనె (బి)బుమ్రా 1, సీల్స్ (నాటౌట్) 6, అదనం 21. (44.1ఓవర్లలో ఆలౌట్) 162పరుగులు.

**వికెట్ల పతనం:** 1/12, 2/20, 3/39, 4/42, 5/90, 6/105, 7/144, 8/150, 9/153, 10/162

బౌలింగ్: బుమ్రా 14-3-42-3, సిరాజ్ 14-3-40-4, నితీశ్ రెడ్డి 4-1-16-0, జడేజా 3-0-15-0, కుల్దీప్ 6.1-0-25-2, సుందర్ 3-0-9-1.

# రెండో వన్డేకు వర్షం అడ్డంకి

## - నిరాశపరిచిన అభిషేక్ - ఇండియా-ఎ 247ఆలౌట్



కాన్పూర్: ఆస్ట్రేలియా-ఎతో జరుగుతున్న రెండో అనధికారిక వన్డేకు వర్షం అడ్డంకిగా నిలిచింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారత్-ఎ జట్టు 247పరుగులకే పరిమితమైంది. అనంతరం ఆస్ట్రేలియా జట్టు బ్యాటింగ్‌కు దిగి వర్షం కారణంగా ఆట నిలిచే సమయానికి వికెట్లేమీ నష్టపోకుండా 48పరుగులు చేసింది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు యువ స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ నిరాశరిచాడు. తొలి వన్డేలో సెంచరీ చేసిన ప్రియాన్ష్ ఆర్య స్థానంలో ఈ మ్యాచ్ ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చిన అభిషేక్ తన మార్క్‌ను చూపించలేకపోయాడు. అభిషేక్ తను ఎదుర్కొన్న తొలి బంతికే పెవిలియన్‌కు చేరాడు. భారత ఇన్నింగ్స్ రెండో ఓవర్ వేసిన జాక్ ఎడ్వర్డ్ తొలి బంతిని అభిషేక్‌కు వైడ్-ఆఫ్ డెలివరీగా సంధించాడు. ఆ బంతిని ఈ పంజాబ్ ఆటగాడు కవర్స్‌పై నుంచి షాట్ ఆడాలని చూశాడు. కానీ బంతి మాత్రం అవుట్‌సైడ్-ఎడ్జ్ తీసుకుని మొదటి స్లిప్‌లో ఉన్న సదర్లాండ్ చేతికి వెళ్లింది. దీంతో అభిషేక్ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్-ఎ 60 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. భారత ఇన్నింగ్స్‌ను రియాన్ పరాగ్, తిలక్ వర్మ చక్కదిద్దారు. గత మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఈ రెండో వన్డేలో నిరాశపరిచాడు. కేవలం 8 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ సైతం(1) సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి వన్డేలో భారతజట్టు 171పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.



Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## పారిశుద్ధ్య కార్మికులను యదావిధిగా కొనసాగించాలి

- 50 సంవత్సరాలు పూర్తిఅయిందనే సాకుతో తొలగించడం దుర్మార్గం
- కలెక్టర్ ను కలిసిన శానిటేషన్ వర్కర్స్
- వర్కర్లను ఇంటికి పంపే నిబంధనలు తొలగించండి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 3: జిల్లాలోని మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో (జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి) లో గత 20 సంవత్సరాలుగా ఆసుపత్రిలో రోగులకు సేవలు అందిస్తున్న పారిశుద్ధ కార్మికులకు 50 సంవత్సరాలు పూర్తయిందని సాకుతో వారిని ఇంటికి పంపే నిబంధనలు తక్షణమే తొలగించి పారిశుధ్య కార్మికులను యధావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి పారిశుద్ధ కార్మికులతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో రోగులకు సేవలు అందిస్తూ పని చేశారని, అలాంటి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచి, పర్మినెంట్ చేయాల్సింది పోయి, అందుకు విరుద్ధంగా 50 సంవత్సరాలు పూర్తయిందని సాకుతో పద్మావతి ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికులను తొలగించడం అన్యాయం అని ఎఐటియుసి తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. బుడుగు బలహీన వర్గాల కుటుంబాలను చెందిన పారిశుధ్య కార్మికులకు అన్యాయం చేసి ఇంటికి పంపాలని చేస్తే ఊరుకోమని అలాంటి కార్మికుల కడుకుకొట్టే నిబంధనలు పద్మావతి ఏజెన్సీ కాంట్రాక్టర్ మానుకోవాలని లేనిపక్షంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పద్మావతి ఏజెన్సీ కి వ్యతిరేకంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు.జిల్లా కలెక్టర్, స్థానిక మదనపల్లి శాసనసభ్యులు ఏజెన్సీ వారితో మాట్లాడి పారిశుధ్య కార్మికుల కుటుంబాలు వీధిన పడుకుండా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు లక్ష్మి పార్వతి, అలివేలు, కృష్ణవేణి,చోటీమ,లలిత రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

- పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.శ్యామ్యూల్



అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 3: నిరంతరం శ్రమించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేద్దామని పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.శ్యామ్యూల్ పిలుపునిచ్చారు.2025 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.శామ్యూల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయలను ఉద్దేశించి మాట్లడుతూ మీరు నిరంతరం శ్రమించి ఆయా తరగతులకు సంబంధించిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు.మీరు ఉద్యోగం పొందడానికి క్రమశిక్షణతో ఎంత కష్టపడి ఫలితం సాధించారో,అదే స్థాయిలో కష్టపడి పని చేసి మీ వృత్తిలో మీరు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు.భవిష్యత్తులో మీరు మంచి ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకుని మీరు కూడా తోటి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి విద్యార్థుల తల్లిదండ్రులతో భాగస్వాములై ఆయా పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.విద్య వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు మార్చుకుంటూ ప్రతి విద్యా కార్యక్రమాన్ని విద్యార్థులకు చేరవేసేలా ప్రయత్నించాలన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం,రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజు,అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో నవరాత్రుల వేడుకలు

- శిల్పారామం పరిపాలన అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి







అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, అక్టోబర్ 3: అనంతపురం శిల్పారామంలో దసరా పండుగ నవరాత్రుల సందర్భంగా ఆధ్వర్యంలో సంప్రదాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నృత్య కళా నిలయం బ్రాంచ్ -2, అనంతపురం వారి బృందంచే క్లాసికల్ నృత్య ప్రదర్శనలు జరిగాయి. పుష్పాంజలి గుమ్మనేది శృతి ,ఇదిగో భద్రాద్రి, అయిగిరి నందిని, హిమగిరి తనయే, మానస నగుమోము, గోవిందా గోవిందా, వినరో భాగ్యము , కుందనపు బొమ్మ నటేశా కౌత్వం, హరికుని దానమ్మ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మానస ,వినీత, నిహారిక ,వర్షా, ప్రియదర్శిని భాయ్, విన్మయి, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు 8వేల కోట్ల ఆదా








- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 3: వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం పై ఆధారపడిన రైతులందరూ జీఎస్టి 2.0 ద్వారా చేకూరే లబ్ధిని వినియోగించుకోవాలని, అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ 2.0 ద్వారా చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకే సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8 వేల కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం గుర్రంకొండ లోని ఎంపీడీవో కార్యాలయంలో.. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం రంగాలకు సంబంధించిన ఫర్టిలైజర్లు, ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, బయో పెస్టిసైడ్స్, తదితర వస్తువులపై జీఎస్టి 2.0 అమలు అనంతరం రైతులకు చేకూరే లబ్ధిపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు.. ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ. జీఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఒక దేశం ఒక పన్ను అనే సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2017లో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరువాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణ జీఎస్టీ 2.0 అని, దీని ద్వారా 99% వస్తువులకు ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను కట్టే వారే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు... బిస్కెట్ నుండి పెద్ద వాహనాల కొనుగోలుదారులు మరియు సేవలు వినియోగించుకునే వారందరూ జీఎస్టి పన్నును కడతారని జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో 18 లేదా 12 శాతం జీఎస్టీ ఉన్న వస్తువులకు 5 శాతం లేదా 0 శాతం జీఎస్టీ అమలవుతుందన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్ల ద్వారా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 8000 కోట్ల రూపాయలు ఆదాయం తగ్గుతుందని అయితే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంస్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతున్న ఈ ఆదాయం ప్రజల చేతుల్లో మిగిలి వారందరికీ లబ్ధి చేకూరనుందని అన్నారు. ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. ఒక్కో వారం ఒక్కో ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ వారం వ్యవసాయ పరికరాలు ఉద్యాన పంటలకు ఉపయోగించుకునే పరికరాలు, ట్రాక్టర్లు, వంటి వస్తువులపై రైతులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. మూడో వారంలో మానవ వనరులకు జీఎస్టీ 2.0 ఏ విధంగా ఉపయోగపడుతుంది నాలుగో వారంలో పర్యాటకం వంటి వాటిపై ఖర్చు పెట్టే వారికి ఏ విధంగా లభించే కోరుతుందో తెలియజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. వ్యాపారస్తులు నూతన రేట్లకే వస్తువులు మరియు సేవలు అమ్మాలని పాత రేట్లతో అమ్మితే వినియోగదారులు 1915 కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. జీఎస్టీ 2.0 ప్రజలందరూ తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు మరియు ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి, ఉద్యాన శాఖ అధికారి, సూక్ష్మ నీటిపారుదల శాఖ అధికారి, జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ తదితరులు వారి శాఖలకు సంబంధించి వివిధ రకాల వస్తువులు మరియు సేవలు వినియోగంపై జీఎస్టి 2.0 వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు వివరించారు. గుర్రంకొండ మండల ప్రెసిడెంట్ మాట్లాడుతూ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించిందని తగ్గిన జీఎస్టి రేట్లను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, గుర్రంకొండ మండల తాసిల్దార్, ఎంపీడీవో, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్త సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్‌గా వెంకటసుబ్బయ్య



చెన్నూరు, సూర్యవాస్తవం, అక్టోబర్ 3: బెస్త సంక్షేమ సంఘం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా మల్లె వెంకటసుబ్బయ్య నియమితులయ్యారు. చెన్నూరు బెస్త కాలనీకి చెందిన మల్లె వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తగానే కాకుండా ఎంతో కాలంగా ఆయన బెస్త సంక్షేమ సంఘంలో సభ్యులుగా ఉంటూ ఆ వర్గానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగింది. అంతేకాకుండా ఆయన ప్రధానంగా ఆర్ఎస్ఎస్ లో పలు శాఖలలో పనిచేశారు. ముఖ్యంగా ఆయన తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఆ పార్టీ కి విధేయుడిగా పనిచేయడంతో ఆయనను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి,, గుర్తించి ఆయనకు బెస్త సంక్షేమ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్గా అవకాశం కల్పించడం జరిగింది. ఈ పదవికి ఎంపిక చేసిన సందర్భంగా మల్లె వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, సామాన్య కార్యకర్త అయినటువంటి నన్ను గుర్తించడమే కాకుండా నాకు సముచితమైన టువంటి బెస్త సంక్షేమ సంఘం రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన టువంటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి, మా పెద్దాయన పుత్తా నర్సింహారెడ్డి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నా నియామకానికి సహకరించిన చెన్నూరు మండల నాయకులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తల కృషితో నాకు ఈ గౌరవం దక్కిందని తెలుగుదేశం కార్యకర్తలకు, నా కుల సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లాలోని బెస్త వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. అనంతరం ఆయన టిడిపి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తానరసింహారెడ్డి,ని ఆయన తనయులు కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి లను కలిసి వారికి పుష్పకృత్యం అందజేసి శాలువా కప్పి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, ఎం వెంకటసుబ్బయ్య, ఆకుల చలపతి, వేల్పుల సుబ్రహ్మణ్యం, ఓబుల రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం పనిముట్లపై రైతులకు అవగాహన: ఏవో సాదాబ్









గాండ్లపెంట, సూర్యవాస్తవం, అక్టోబర్ 3: సూపర్ జీఎస్టి, సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సంబంధిత వ్యవసాయ అధికారులు సాదాబ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఫిరోజ్ మందుల షాపు వద్ద ఏర్పాటుచేసిన రైతు సమావేశంలో రాయితీ పరికరాలపై ఏవో షాదాబ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 12 రకాలైన వ్యవసాయ పనిముట్ల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జీఎస్టి రుసుముపై రైతులకు వివరించారు. ముఖ్యంగా రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందజేస్తున్న రోటవేటర్, డ్రిప్పు పరికరాలు, ట్రాక్టర్ టైర్లు,తుంపర్ పరికరాలు తదితర పరికరాలపై ప్రభుత్వం తగ్గించిన జీఎస్టి యొక్క వ్యత్యాసాలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు. నేడు కేంద్ర ప్రభుత్వం తగ్గించినరాయితీ పరికరాలను తక్కువ ధరతో రైతులు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం వెసులు బాటు కల్పించినట్లు ఏవో తెలియ జేశారు. అనంతరం రైతు పరికరాలకు సంబంధించిన పోస్టర్లను తహసిల్దార్ బాబురావు, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. హార్టికల్చర్ అధికారి ప్రతాప్ రెడ్డి, తూపల్లి సర్పంచ్ సిద్ధారెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మీ నర్సారెడ్డి, తెదేపా నాయకులు అక్రం భాష, సికిందర్, రమేష్, రమణప్ప,వెంకటరెడ్డి,అస్రప్ వలి, చంద్ర, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నేడు జరగాల్సిన రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల సమావేశం వాయిదా

### జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ఆర్ కృష్ణ నాయక్

పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 3: జిల్లాలో ఈ నెల 4వ తేదిన జరగాల్సిన రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సిఎస్) జిల్లా శాఖ కమిటీ సభ్యుల ఎన్నికల కోసం సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయబడిందని శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కోపరేటివ్ అధికారి ఆర్ కృష్ణా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )